# శైలి - అలంకారాలు

112. ఆంగ్లంలో ‘style’ అనే పదానికి సమానార్థక పదం ?

జ. శైలి

113. రచనలో భాషను వాడుకునే శక్తినీ, నేర్పును, ప్రత్యేకతను ఏమంటారు?

జ. శైలి

114. ‘శైలి’ని ప్రాచీన అలంకారికులు ఏ పేరుతో చెప్పారు?

జ. రీతి, మార్గం, ప్రస్థానం

115. కుంతకుడు చెప్పిన శైలీ భేదాలు?

జ. సుకుమార, విచిత్ర, మధ్యమ శైలిలు

116. శ్రీనాథుడు అనుసరించిన శైలీ మార్గం?

జ. విచిత్రమార్గం

117. పుంఖానుపుంఖాలుగా పదాలను గుప్పించడం ఏ శైలి?

జ. పదగుంఫన శైలి

118. భాష ప్రభావవంతంగా, శైలి అలంకారయుక్తంగా, పదాలు ఆడంబరంగా ఉండే శైలి?

జ. పద గుంఫన శైలి

119. ప్రబంధ కవుల్లో పదగుంఫన శైలికి చెందిన కవి?

జ. తెనాలి రామకృష్ణుడు

120. పదగుంఫన శైలికి మరో పేరు?

జ. ఉదాత్త శైలి, హృద్య శైలి, Rhetoric style

121. విషయ ప్రధానంగా రాసే శైలిని ఏమంటారు?

జ. సరళ శైలి

122. ఏ శైలిలో సూటిదనం, తేలిక దనం ప్రధాన లక్షణాలు?

జ. సరళ శైలి

123. సరళమైన కథన శైలి కలిగిన కవి ?

జ. మంచన

124. ప్రాచీన శైలిలో ఉండే లక్షణాలు?

జ. సుదీర్ఘ వాక్య నిర్మాణం, శబ్దాలంకార ఆడంబరం, దీర్ఘ సమాసభూయిష్ఠం

125. విరివిగా త్రిక సంధులు వాడటం ఏ శైలి ప్రత్యేకత?

జ. ప్రాచీన శైలి

126. బిందు పూర్వక 'బ'కారం ఉండటం ఏ శైలి ప్రత్యేకత?

జ. ప్రాచీన శైలి

127. దీర్ఘ సమాసాలు లేకుండా, సరళ గ్రాంథికంలో ఉండే శైలి?

జ. ఆధునిక శైలి

128. మాండలిక శైలిలోని ప్రధాన రకం ?

జ. ప్రాంతీయ, వర్గ, వచన రచనతో ఏర్పడే మాండలిక శైలిలు

129. పూర్వ, దక్షిణ, ఉత్తర, మధ్య మండలాల్లోని మాండలిక శైలిని ఏమంటారు?

జ. ప్రాంతీయ మాండలిక శైలి

130. 19వ శతాబ్దానికి ముందున్న రచనలోని శైలి?

జ. ప్రాచీన శైలి

# అలంకారాలు

131. అలంకారములు అంటే కావ్యశరీరానికి అందాన్ని చేకూర్చేవి అని చెప్పిన అలంకారికుడు?

జ. రాజశేఖరుడు

132. 'సౌందర్యమలంకారః' అని చెప్పిన అలంకారికుడు?

జ. భామహుడు

133. కావ్యమున రస స్ఫూర్తికి దోహదాన్ని కలిగించేవి?

జ. అలంకారములు

134. 'శరీరము ఆభరణాల వల్ల ఏవిధంగా శోభిస్తుందో అదే విధంగా అలంకారముల వల్ల కావ్యం శోభిస్తుంది' అని నిర్వచించిన అలంకారికుడు?

జ. భరతుడు

135. 'నకాంతమపి నిర్భూషం విభాతి వనితాననమ్' అన్న అలంకారికుడు?

జ. భామహుడు

136. 'అర్థాలంకార రహితా విధవేవ సరస్వతీ' అని ఏ పురాణాల్లో ఉంది?

జ. అగ్ని పురాణం

137. 'కావ్య సౌందర్యానికి శోభ కల్పించేవి అలంకారాలు' అని చెప్పినవారు?

జ. దండి

138. 'హారాది వదలం కారేస్తేను ప్రాసోపమాదయం' అని చెప్పిన వారు?

జ. మమ్మటుడు

139. ఋగ్వేదంలో కనిపించే అలంకారం?

జ. ఉపమ, రూపక, అతిశయోక్తి

140. భరతుడు నాట్యశాస్త్రంలో చెప్పిన అలంకారాల సంఖ్య?

జ. 4

141. మమ్మటుడు నిరూపించిన అర్థాలంకారాల సంఖ్య?

జ. 56

142. విశ్వనాథుడు చెప్పిన అలంకారముల సంఖ్య?

జ. 66

143. చంద్రాలోక కర్త జయదేవుడు చెప్పిన అలంకారాల సంఖ్య?

జ. 100

144. కువలయానంద కారుడైన అప్పయ్య దీక్షితులు చెప్పిన అర్థాలంకారాలెన్ని?

జ. 124

145. 'ఆంధ్ర చంద్రా లోకం' అనే రచనలో 100 అర్థాలంకారాలను చెప్పింది?

జ. ఆడిదము సూరకవి

146. అలంకార వర్గీకరణమును శాస్త్రీయముగా చేసిన వారిలో ప్రథముడు?

జ. రుద్రటుడు

147. అర్థాలంకారములను 7 వర్గాలుగా చెప్పిన అలంకార సర్వస్యకారుడు?

జ. రుయ్యకుడు

148. సమాన ధర్మ భేదములను బట్టి ఉపమను 32 విభాగాలుగా వివరించింది?

జ. దండి

149. హల్లుల పునరుక్తి ఏ అలంకారం?

జ. అనుప్రాస

150. ఒకటిగాని, అంతకన్నా ఎక్కువగాని హల్లులు ఆవృతమైతే ఏ అలంకారం?

జ. వృత్యను ప్రాస

151. 'అడుగులు తడబడ బుడతడు నడిచెను' లో అలంకారం ?

జ. వృత్యానుప్రాస

152. పలుకు కమ్మదనము నెఱింగిన విద్వాంసులను ఏమంటారు?

జ. ఛేకులు

153. రెండేసి వ్యంజనముల జంటలు అవ్యవధానముగా వస్తే ఏ అలంకారం?

జ. ఛేకానుప్రాస

154. 'అనాథనాథ నందనందన నీకు వందనం' ఇందలి శబ్దాలంకారం?

జ. ఛేకానుప్రాస

155. అర్థభేదము కలిగిన రెండక్షరాల జంట అవ్యవధానముగా ప్రయోగిస్తే ఏ అలంకారం?

జ. ఛేకానుప్రాస

156. అర్థ భేదము లేకుండా తాత్పర్య భేదము కలిగేటట్లు ఒకే పదం వెంటవెంటనే ప్రయోగిస్తే ఏ అలంకారం?

జ. లాటానుప్రాస

157. 'కమలాక్షునర్చించు కరములు, కరములు' ఏ అలంకారం?

జ. లాటాను ప్రాస

158. లాటాను ప్రాసను ఉభయాలంకారమని తెలిపిన అలంకారికుడు?

జ. మమ్మటుడు

159. యమకాలంకారములో?

జ. అచ్చులు, హల్లులు సమానం

160. అర్థభేదము కలిగిన పదాలు అనేకసార్లు ప్రయోగిస్తే ఏ అలంకారం?

జ. యమకం

161. యమకాలంకార భేదములను కావ్యదర్శనములో వివరించిన అలంకారికుడు?

జ. దండి

162. అనులోమ, విలోమాది శబ్దాలంకారములు ఏ కావ్యంలో ఉన్నాయి?

జ. అప్పకవీయం



SAKSHI

163. పాదాంతమున ఒకే విధమైన ప్రాసాక్షరం ఉంటే ఏ అలంకారం?

జ. అంత్యానుప్రాస

164. పద్య పాదాలు మధ్యలో ఒకే విధమైన ప్రాసాక్షరం ఉంటే ఏ అలంకారం?

జ. అంతఃప్రాస

165. పద్యపాదము చివర విడువబడిన పదభాగాన్ని అవ్యవధానముగా రెండవ పాదం మొదట గ్రహిస్తే ఏ అలంకారం?

జ. లాటానుప్రాస

166. 'వేమన ఇంటికి వెళ్లిన వారి ఇళ్లనిరి' లో అలంకారం?

జ. యమకం

167. ఉపమాన, ఉపమేయములకు సాదృశ్యమును చెబితే అది ఏ అలంకారం?

జ. ఉపమ

168. 'ఉపమ సర్వాలంకార బీజ భూతమని' చెప్పిన అలంకారికుడు?

జ. వామనుడు

169. ఉపమేయముకు పర్యాయ పదం?

జ. వర్ణ్యము, ప్రకృతము, విషయము

170. పోలికకు తెచ్చే వస్తువును ఏమంటారు?

జ. ఉపమానం

171. ఉపమేయానికి, ఉపమానానికి సంబంధం చూపే పదం?

జ. ఉపమావాచకం

172. అన్ని ధర్మములు ఉన్న ఉపమాలంకారమును ఏమంటారు?

జ. పూర్ణోపమ

173. 'ఆమె ముఖము చంద్రబింబం వలె ఉన్నది' ఇది ఏ అలంకారానికి ఉదాహరణ?

జ. లుప్తోపమ

174. ఉపమాలంకారములో ప్రధానంగా ఉండేది ?

జ. పోలిక, సాదృశ్యం

175. 'ఓ రాజా! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగయందు విహరిస్తుంది' దీనిలోని ఉపమానం?

జ. హంస

176. ఉపమాన, ఉపమేయములకు అభేదము చెప్పడాన్ని ఏ అలంకారమంటారు?

జ. రూపకం

177. 'సంసార సాగరమును ఈదుట మిక్కిలి కష్టము'లో అలంకారం ?

జ. రూపక

178. ఉపమేయములో ఉపమాన ధర్మమును ఆరోపిస్తే ఏ అలంకారం?

జ. రూపకం

179. 'లతాలలనలు రాజుపై కుసుమాక్షతలు చల్లిరి' లో ఉపమేయం?

జ. లతలు, కుసుమాలు

180. రూపకాలంకారం ఏ విధంగా ఉంటుంది?

జ. సావయవము, నిరవయవము, పరంపరితము

181. రూపకాలంకారంలో ప్రధానంగా ఉండేది ?

జ. అభేదము, ఆరోపించుట

182. ధర్మసామ్యము చేత ఉపమేయమును ఉపమానముగా ఊహిస్తే ఏ అలంకారం?

జ. ఉత్ప్రేక్ష

183. 'ఉత్ప్రేక్షాలంకారం'లో ప్రధానంగా ఉండేది ?

జ. ఊహ

184. 'చీకటిని చక్రవాకాంగనల విరహాగ్ని ధూమముగా తలచుచున్నాను' లో అలంకారం?

జ. ఉత్ప్రేక్ష

185. సామాన్యమును విశేషంతో, విశేషాన్ని సామాన్యంతోను సమర్థించి చెప్పడం ఏ అలంకారం?

జ. అర్థాంతరన్యాసము

186. 'హనుమంతుడు అబ్ధిని దాటెను, మహాత్ములకు దుష్కరమేమున్నది' లో దేనితో దేన్ని సమర్థించారు?

జ. విశేషమును సామాన్యముతో

187. 'సమర్థన' ప్రధానంగా కలిగిన అలంకారం?

జ. అర్థాంతరాన్యాస

188. ఒక పదానికి అనేక అర్థములు వచ్చేటట్లు చెబితే ఏ అలంకారం?

జ. శ్లేష

189. 'రాజు కువలయానందకరడు' లోని అలంకారం?

జ. శ్లేష

190. 'ఉపమ' ఒక నటి అని చెప్పిన అలంకారికుడు?

జ. అప్పయ్య దీక్షితులు

191. సమానధర్మ భేదములను బట్టి 'ఉపమ'ను 32 విభాగాలుగా విభజించింది?

జ. దండి

192. జాతి, గుణ, క్రియాదులను ఉన్నది ఉన్నట్లుగా చెబితే ఏ అలంకారం?

జ. స్వభావోక్తి

193. వస్తువు స్థితిని ఉన్న దాని కన్నా అధికం చేసి చెబితే ఏ అలంకారం?

జ. అతిశయోక్తి

194. 'ఆ నగరము నందలి సౌధములు ఆకాశమును అంటుచున్నవి' లో అలంకారం?

జ. అతిశయోక్తి

195. బింబ ప్రతిబింబ భావాన్ని చెప్తే అది ఏ అలంకారం?

జ. దృష్టాంతము

196. దృష్టాంతాలంకారములు ఎక్కువగాగల శతకం ?

జ. భాస్కర

197. 'ఓ రాజా నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు' లో అలంకారం?

జ. దృష్టాంతం

198. ఏ అలంకారంలో భిన్న ధర్మములను భిన్న శబ్దములు తెలుపుతుంది?

జ. దృష్టాంతము

199. నిందారూపమున స్తుతిగాని, స్తుతి రూపమున నిందను గానీ చెబితే ఏ అలంకారం?

జ. వ్యాజస్తుతి

200. 'ఆంధ్రనాయక శతకం'లోని అలంకారం?

జ. వ్యాజస్తుతి

201. 'ఓ గంగా! పాపులను స్వర్గానికి గొనిపోవు నీకు వివేకము లేదు' ఇందలి అలంకారమేది?

జ. వ్యాజస్తుతి

202. ఓ వస్తువును అనేక మంది అనేక రకాలుగా తలిస్తే అది ఏ అలంకారం?

జ. ఉల్లేఖనం

203. 'ఆ రాజుని స్త్రీలు మన్మధునిగాను, యాచకులు కల్పతరువుగాను, శత్రువులు యమునిగాను తలుస్తారు' లో అలంకారం?

జ. ఉల్లేఖము

204. ఒకరిని ఒకే వ్యక్తి అనేక రకాలుగా తలిస్తే అది ఏ అలంకారం?

జ. ఉల్లేఖము

205. 'ఆ రాజు వాక్కునందు బృహస్పతి, కీర్తియందు అర్జునుడు, చాపమున భీష్ముడు'లో అలంకారం?

జ. ఉల్లేఖము

206. లాటానుప్రాసకు ఉదాహరణ?

జ. శ్రీనాథువర్ణించు జిహ్వాజిహ్వ

207. 'ఆయనకు శాంతి మంత్రం ఆమె పాట' ఇందులో అలంకారం?

జ. రూపకము

208. 'వర్షధార వోలె వచ్చు చీకట్లలో మట్టి దివ్వెనిలుచుమాటకల్ల' లో ఉపయేమం?

జ. చీకట్లు

209. 'ఈ మంటలు ప్రళయాగ్నిలాగ దిక్కులన్నీ కప్పేస్తున్నాయి' లోని అలంకారం?

జ. ఉపమ

210. 'వీరల దోడ్కొని పోవగ, నేను బాలకులంబెట్టి, నిర్దయబుద్ధిన్; వీరం తండ్రిక్రియంజన;నేరను విధికృతము తడవనేరగలావే'. ఈ పద్యములోని అలంకారం?

జ. అర్థాంతరన్యాసం